డంప్ యార్డు వెంటనే రద్దు చేయాలి

నర్సాపూర్, ఫిబ్రవరి 20: గుమ్మడిదల మండలం ప్యారా నగర్ కేంద్రంగా డంప్ యార్డు నిర్మించడానికి ప్రభుత్వం పూనుకోవ డం సరైనది కాదని సీపీఎం నాయకుడు కడారి నాగరాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్య వర్గ సభ్యులు మల్లేశం మాట్లాడుతూ నర్సాపూర్‌కు డంపు యార్డు తీసుకు రావడం ప్రజల ఆరోగ్యం దెబ్బతీయడమేనన్నారు. డంప్ యార్డు నిర్మాణం జరిగితే అక్కడి నుంచి వచ్చే వరద మూలంగా భూగర్భ జలాలు దెబ్బతింటాయన్నారు. సీపిఐ జిల్లా కార్యదర్శి ఖలిక్ మాట్లాడుతూ ప్రజలు డంపు యార్డుకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. లోక్ సత్తా, బీఎస్పీ నాయకులు శేఖర్, నాగేందర్, జనార్దన్, దుర్గయ్య, చంద్రం, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ఎత్తివేయాలని రిలే నిరహార దీక్షలు

డంపు యార్డు ఎత్తివేయాలని నర్సాపూర్ బస్టాండ్ ఆవరణలో జేఏసీ నాయకుల రిలే నిరహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే డంపు యార్డును ఎత్తివేయాలని మాజీ ఎంపిటీసి సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. దీక్షలో అఖిలపక్ష నాయకులు భిక్షపతి, బాల్ రెడ్డి, మహమ్మద్, షేక్ హుస్సేన్, రాంచందర్, జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని ఎల్ఐసీలో సమ్మె

సమ్మె చేస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

మెదక్, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): ఎల్ఐసీలో అతిపెద్ద ఉద్యోగ సంస్థ ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (AIIEA) పిలుపు మేరకు మెదక్‌లోని బ్రాంచ్ ఆఫీసులో మధ్యాహ్న భోజన సమయానికి గంట ముందు సమ్మె చేశారు. సమ్మె ప్రధాన డిమాండ్లుగా 3, 4వ తరగతి ఉద్యోగుల నియామకాలను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రధాన వక్తగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థ విధానాలకు అనుగుణంగా ఏఐఐఈఏకు గుర్తింపు నివ్వాలన్నారు. పాత పెన్షన్ స్కీం వర్తింపజేయాలని, ఎంవో–జీవో 57 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏడేండ్లలో 15 వేలకు పైగా ఉద్యోగులు తగ్గిపోయారు. లోక్ సత్తా, బీఎస్పీ నాయకులు శేఖర్, నాగేందర్, జనార్దన్, దుర్గయ్య, చంద్రం, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

నిజాంపేట, ఫిబ్రవరి 20: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం నిజాంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ 15 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు కేటాయించి, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఆయన వెంట డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కొమ్మాట బాబు, కమ్లేశ్, మహేశ్ తదితరులు ఉన్నారు.

దామాషా ప్రకారం 11 శాతం కేటాయించాలి

మెదక్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ) : జనాభా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 11 శాతం మాదిగలకు కేటాయించాలని ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకుడు, జిల్లా ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉప కులాలకు న్యాయం జరగాల్సిందేనన్నారు. అధికార పార్టీలో కొందరు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఉన్నతమైన స్థాయిలో ఉండి వర్గీకరణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకుడు బాలరాజు మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దూరి కృష్ణ మాదిగ, దండు సామెల్, పాతూరు రాజు, రామస్వామి, సాయిలు, వినోద్ పాల్గొన్నారు.

రుణాల కోసం బ్యాంకుల చుట్టూ చక్కర్లు

బ్యాంకు మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నాయకులు, రైతులు

వెల్దుర్తి, ఫిబ్రవరి 20: పంట రుణాలు మంజూరు చేయాలని రైతులు బ్యాంకు చుట్టూ తిరిగినా బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన మాసాయిపేట కెనరా బ్యాంకులో గ్రామానికి చెందిన పలువురు రైతులు పంట రుణాలు ఇవ్వాలని తిరిగినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రుణాలు ఇవ్వకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విసిగిపోయిన పలువురు రైతులు, నాయకులతో కలిసి బ్యాంకు మేనేజర్ నవీన్‌రెడ్డిని రుణాల మంజూరుపై అడుగగా సిబిల్ స్కోర్ ఉన్న వారికి మాత్రమే రుణాలు ఇస్తామంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారన్నారు. మేనేజర్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20: ఇంటి పెద్దాయన క్యాన్సర్ బారిన పడడంతో కుటుంబం రోడ్డున పడింది. పూట గడవని పరిస్థితి వచ్చింది. చిన్నశంకరంపేటకు చెందిన మహేశ్వరి, సురేశ్ కొన్నేండ్లుగా హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కూలీకి వెళ్లగా అక్కడ అస్వస్థతకు గురికావడంతో దవాఖానకు వెళ్లి పరీక్షలు చేయించుకున్నాడు. గొంతు క్యాన్సర్ అని వైద్యులు చెప్పడంతో కుంగిపోయారు. ఆరోగ్యం కుంగిపోవడంతో నెల రోజుల క్రితం చేసేదేమీలేక ఆర్థిక పరిస్థితి బాగా లేక స్వగ్రామానికి చేరుకుని చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో పనికి వెళ్లలేని పరిస్థితి. కట్టుకున్న భర్త, ముగ్గురు పిల్లలను చూసుకుంటూ అతని భార్య మహేశ్వరి ఇంటి పట్టునే ఉండాల్సి వస్తున్నది. దీంతో తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు పిల్లలకు అన్నం పెడుతున్నారు. తమ దయనీయ పరిస్థితిని చూసి ప్రభుత్వం ఆదుకోవాలని సురేశ్ దంపతులు వేడుకుంటున్నారు. 9951571006లో దాతలు ఎవరైనా తమకు సాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

నాల్గో తరగతి ఉద్యోగులను సంఘటితం చేయాలి

మెదక్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ) : నాల్గో తరగతి ఉద్యోగులను సంఘటితం చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నాల్గో తరగతి ఉద్యోగులు ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. ఉన్నతాధికారి నుంచి మొదలుకొని చివరి అధికారుల వరకు విధి నిర్వహణలో సేవలందించి ప్రభుత్వ యంత్రాంగాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో నాల్గో తరగతి ఉద్యోగులే కీలకమన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శిమినికి రాజ్ కుమార్, ఎన్నికల అధికారి ధన రాజ్‌తో కలిసి ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, టీఎన్జీవో జిల్లా సహా అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, నాల్గో తరగతి ఉద్యోగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఖాదర్ బీన్ హసన్, సహాధ్యక్షుడు దాస్యానాయక్, కరస్పాండెంట్ రషీద్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నగేశ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

అధ్యక్షుడిగా జలగం ప్రసాద్, కార్యదర్శిగా ఎండి రిజ్వాన్ అలీ, సహాధ్యక్షుడిగా చిన్న పోచయ్య, కోశాధికారిగా చందు, ఉపాధ్యక్షులుగా షేక్ అహ్మద్, శ్రీకాంత్, ప్రసన్న కుమారి, సంయుక్త కార్యదర్శులుగా ఎం ప్రతాప్, స్వప్న, రాజేశ్వరి, కార్యనిర్వహక కార్యదర్శిగా వెంకన్న, ప్రచార కార్యదర్శిగా నల్ల పోచయ్య, కార్యాలయ కార్యదర్శిగా షేక్ ఫరీద్ హైమద్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వెల్దుర్తి, ఫిబ్రవరి 20: సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, వైద్య సిబ్బంది కృష్ణవేణి, లలిత తెలిపారు. గురువారం వెల్దుర్తి ఐకేపీ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏ, గ్రామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సబ్ కమిటీ సభ్యులకు ఆరోగ్య రక్షణ, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- వైద్యులు 24గంటలు రోగులకు అందుబాటులో ఉండాలి
- దవాఖానను పరిశుభ్రంగా ఉంచాలి
- కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట: పీహెచ్‌సీలో మందులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

చిన్నశంకరంపేట: మహిళా కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట/ చేగుంట, ఫిబ్రవరి 20: వైద్యులు 24గంటలు రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం చేగుంట పీహెచ్‌సీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని మందులు అందించే గది, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, మందులు నిల్వచేసే స్టోర్‌రూమ్‌ను పరిశీలించి వైద్యులను ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతు దవాఖానను ప్రతి నిత్యం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు నిత్యం వైద్యులు సేవలో ఉండి పరీక్షలు చేయాలన్నారు.ప్రతిరోజు రోగులకు మెరుగైన వైద్య సేవలు చేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. దవాఖానలో ఔషధ నిల్వలను నిల్వ పెట్టుకోవాలన్నారు. మందులు లేకుండా ఎప్పుడు కూడా స్టోర్‌రూమ్ ఖాళీగా ఉండవద్దన్నారు. దవాఖానలో రోగులకు పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం దవాఖానలో వైద్య సిబ్బందిని పరిచయం చేసుకుంటు ఒక్కొక్కరిని దవాఖాన స్థితిగతులపై వివరాలడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బంది సెలవులు పెట్టకుండా ప్రతిరోజు దవాఖానకు వచ్చి రోగులకు వైద్య సేవల్లోనే ఉండాలన్నారు. సిబ్బంది గైర్హాజరైతే చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. దవాఖాన పనితీరును చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట డాక్టర్లు అనిల్ కుమార్, మృదుల ఉన్నారు.

ప్రతి ఇంటికీ ఓటర్ స్లిప్ అందజేయాలి

మెదక్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ అందజేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హవేళీ ఘనపూర్ తహసీల్దార్ సింధూ రేణుక కలెక్టర్‌ను కలిశారు. హవేళీఘణాపూర్ జడ్పీహెచ్ఎస్, కొరంగాబాద్‌లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428లో కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్‌ను తహసీల్దార్ ద్వారా తీసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

అందుబాటులో ఎరువులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 20: జిల్లాలో ఎరువులు, పురుగు మందుల కొరత లేదని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. గురువారం చిన్నశంకరంపేట శివారులో కౌలు రైతు దడువాయి నర్సింహులు పొలంలో వరిలో కలుపు తీస్తున్న మహిళలతో ముచ్చటించారు. పొలం గట్లపై నడుచుకుంటూ వెళ్లి పంటను పరిశీలించారు. పంటలకు సోకే రోగాలపై వారితో మాట్లాడి వరిని పరిశీలించారు. ఎక్కువగా ఏ పంటలను సాగుచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. పంటల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, విద్యుత్, తాగునీటి సమస్యలేమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయన వెంట ఏవో లక్ష్మీప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ధాన్యం రోడ్డుపై ఆరబోస్తే కఠిన చర్యలు

- పంట కోతలపై రైతుల అవగాహన
- వరికోతల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

చేగుంట/ రామాయంపేట, ఫిబ్రవరి 20: యాసంగిలో పండిన ధాన్యాన్ని రోడ్డుపై ఆరబోస్తే ప్రమాదాలకు రైతులే కారకులవుతారని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం నార్సింగి మండలంలోని శేరుపల్లికి వచ్చిన ఆర్డీవో రైతువేదికలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ధాన్యం ఆరబోయడంపై అవగాహన కల్పించారు. రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ కరీం, వ్యవసాయ శాఖ అధికారి యాదగిరి, అశోక్, విజృంభన, దివ్య, సుల్తానా ఉన్నారు.

వరికోతల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

అల్లాదుర్గం, ఫిబ్రవరి 20: వరికోతల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి కరుణాకర్, ఏవో రాజేశ్ కుమార్ తెలిపారు. అల్లాదుర్గం, గడిపెద్దాపూర్, ముస్లాపూర్, అప్పాజిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఈవో నవీన్, విఠల్, అమృత్, రాజు, రైతులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, ఫిబ్రవరి 20: పంట కోతల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ విజయలక్ష్మి రైతులకు సూచించారు. వెల్దుర్తి మండలంలోని రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంట కోతలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఏవో రామ్‌శివ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

కోతల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

చిలిపిచెడ్, ఫిబ్రవరి 20: వరి కోతల సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిలా వ్యవసాధికారి విన్సెంట్ వినయ్ అన్నారు. చిట్కుల్ రైతువేదికలో వరికోతలపై అవగాహన కల్పించారు. గింజలు పూర్తిగా గట్టిపడిన తర్వాతే కోత కోయాలన్నారు. సమావేశంలో ఏవో వెంకట రాజశేఖర్‌గౌడ్, ఏఈవోలు కృష్ణవేణి, దివ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.

కొల్చారంలో..

కొల్చారం, ఫిబ్రవరి 20: మండలంలోని పోతంశెట్టిపల్లి, రంగంపేట, పైతర, ఎనగండ్ల రైతువేదికల్లో ధాన్యం కొనుగోళ్లపై ఏవో శ్వేతకుమారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యానికి మద్దతు ధర పొందాలంటే తక్కువ తేమ ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ పుణ్యవతి, ఏఈఓలు రైతులు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో జాతర ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ నగేశ్

పాపన్నపేట, ఫిబ్రవరి20: ఏడుపాయల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ నగేశ్ సూచించారు. గురువారం ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగే జాతరకు లక్షలాది భక్తులకు తరలి రానున్న తరుణంలో సౌకర్యాల కల్పనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఉద్యమ నాయకులను గెలిపించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్‌కుమార్

మెదక్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ఉద్యమ నాయకులను గెలిపించాలని, ధన రాజకీయాలను ఓడించాలని కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక అభ్యర్థి వై.అశోక్‌కుమార్ అన్నారు. గురువారం మెదక్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉన్న తనకు ఓటేయాలని కోరారు. 35 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చైర్మన్‌గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రామ్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు జే.రామ్ చంద్రం, ముత్యాలు, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, టీపీటీఎఫ్ సీనియర్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, రాష్ట్ర కౌన్సిలర్ నజీరొద్దీన్, రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, మెదక్ మండల అధ్యక్షుడు పిండి నాగరాజు, ప్రధాన కార్యదర్శి పీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రామాయంపేట, ఫిబ్రవరి 20: ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు రిపేర్ చేస్తున్న వ్యక్తికి విద్యుత్ షాక్ తగిలి, మృతి చెందిన ఘటన రామాయంపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మాపూర్‌లో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పొట్టినొళ్ల నర్సింహులు(55) తన ఇంట్లో ఫ్యాన్ నడవక పోవడంతో రిపేర్ చేస్తున్నాడు. విద్యుత్ షాక్ తగిలి అక్కడే పడిపోయాడు. చికిత్సల కోసం కుటుంబీకులు 108 అంబులెన్సులో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందాడని ప్రభుత్వ వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రామాయంపేట ఎస్సై.బాలరాజు పంచనామా చేసి, పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి మృతదేహాన్ని తరలించారు.

హత్యకేసులో నిందితులకు రిమాండ్

పాపన్నపేట ఫిబ్రవరి 20: అవిటి భర్తకు సేవ చేయలేక అల్లుడి సహాయంతో హత్య చేసి, సహజ మృతిగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేసిన నిందితులను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోలీస్‌స్టేషన్లో వారిని ప్రవేశపెట్టి వివరరాలు వెల్లడించారు. బాచారం గ్రామానికి చెందిన కర్రెల్ల ఆశయ్య ఆ నెల 15న కాలు జారి పడడంతో నడుం విరిగింది. వైద్యఖర్చుల నిమిత్తం డబ్బులు ఖర్చు చేయాల్సివస్తుందని భార్య శివమ్మ ఈ నెల 17న రాత్రి ఆశయ్య నిద్రిస్తున్న సమయంలో అల్లుడు రమేశ్ సహాయంతో గొంతుకు టవల్ బిగించి హత్య చేసింది. గ్రామస్తులు మృతుడి గొంతుపై గాట్లు చూసి అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి సోదరి గంగమణి సాయంతో పాపన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా, అల్లుడు రమేశ్ సహాయంతో శివమ్మ హత్యచేసినట్లు దర్యాప్తులో తేలింది. ఇరువురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరిలించినట్లు పోలీసులు తెలిపారు

ఉషూలో గోల్డ్ మెడల్ సాధించిన భవజ్ఞ

చిలిపిచెడ్, ఫిబ్రవరి 20: ఉషూలో ఇండియా స్థాయి పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి భవజ్ఞను ఉపాధ్యాయులు అభినందించారు. గురువారం మండలంలోని జగ్గంపేట శివారులో నవ భారతి మాడల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న నీరుడి భవజ్ఞ రెండు రోజులుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరా ప్రియదర్శిని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉషూలో గోల్డ్ మెడల్ సాధించినట్లు హెచ్ఎం శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

అట్టహాసంగా ఈ బాహా ఎస్ఏఈ ఇండియా పోటీలు ప్రారంభం

ఎలక్ట్రిక్ బగ్గీల పోటీలను ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

నర్సాపూర్, ఫిబ్రవరి 20: నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో నేషనల్ ఈ బాహా ఎస్ఏఈ (సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్) ఇండియా 2025 (ఎలక్ట్రిక్ బగ్గీ) పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బీవీఆర్ఐటీలో వరుసగా ఈ బాహాను రెండోసారి హోస్ట్ చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారందరికీ గొప్ప అవకాశాలు, ఉజ్వల భవిష్యత్తు తీసుకొస్తుందని విష్ణు సంస్థల చైర్మన్ విష్ణురాజు, ఎస్‌వీవీ కార్యదర్శి ఆదిత్య విస్సామ్ తెలిపారు. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారి 2024లో బీవీఆర్ఐటీ సాంకేతిక విద్యా సంస్థ నిర్వహించగా, ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. 2025లో రెండోసారి నిర్వహించే అవకాశం బీవీఆర్ఐటీకి దక్కిందన్నారు. ముఖ్య అతిథి రెనాల్ట్ గ్రూప్ హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ ఆసియా సిమోనా అడెలినా పోపోవిసీ మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్, ఉపాధి అవకాశాలు అందించడంలో వైవిధ్యం, చేరిక ప్రాముఖ్యతను చెప్పారు. ఈ ఈవెంట్‌లో ఎన్ఐటీలు, ఐఐటీఎస్, విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి 15 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 80 కంటే ఎక్కువ బృందాలు పాల్గొంటాయని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో బాహా ఎస్ఏఈ ఇండియా అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం, ఎస్‌వీఏఎస్ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, టెరిటరీ మేనేజర్, బీపీసీఎల్ హైదరాబాద్ శ్రవణ్‌కుమార్, ఆటోలీవ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్ సుధాచంద్రన్, ఈబాహా ఎస్ఏఈ ఇండియా కన్వీనర్ వినోద్ కుమార్ బాలసుబ్రమణియన్, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబే, జనరల్ మేనేజర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వెంటనే పీఎఫ్ చెల్లించండి

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన

రామాయంపేట, ఫిబ్రవరి 20: మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ డబ్బులు వెంటనే చెల్లించాలని లేకుంటే నేటి నుంచి పనులు నిలిపేసి నిరసన దీక్షలు చేపడుతున్నామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. గురువారం రామాయంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు రెండు నెలలుగా జీతం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కనీసం వారికి గ్లౌజులు, షూస్, సబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ ప్రభుత్వానికి కార్మికులపై చిత్తశుద్ధి లేదన్నారు. నిరసనలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

జీతాలిచ్చే వరకు చెత్త ముట్టం

పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగడంతో పట్టణంలోని ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. సమ్మెకు దిగిన కార్మికులు చెత్త ఎత్తకుండా మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగడంతో పట్టణం చెత్త చెత్తగా మారింది. ఇప్పటికే దోమలు స్వైర విహారం చేస్తున్నాయంటే, అధికారులు, కార్మికుల సమస్యలను గాలికొదిలేసి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు మండి పడుతున్నారు. ఎటు చూసినా చెత్తతో కంపు కొడుతున్నదని, గల్లీలన్నీ చెత్తగా మారాయని చెబుతున్నారు. దోమలు, ఈగలు ముసరడంతో చిన్నారులు, పెద్దలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆర్టిజన్ కార్మికుల ముందస్తు అరెస్టు



రామాయంపేటలో..

నిజాంపేటలో..

రామాయంపేట/నిజాం